గర్భిణులు, బాలింతలకు బెయిల్ ఇవ్వాల్సిందే: హై కోర్ట్ | 1

నారద వర్తమాన సమాచారం

జూన్ :13

గర్భిణులు, బాలింతలకు బెయిల్ ఇవ్వాల్సిందే: హై కోర్ట్

పంజాబ్ – హర్యాన :

జైలులో ఉన్న గర్భిణులు, పాలిచ్చే బాలింతలకు ప్రసవం నుంచి ఏడాది వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని పంజాబ్, హరియాణా హైకోర్టు అభిప్రాయపడింది.

ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద జైలుకెళ్లిన ఓ గర్భిణీ ఖైదీకి కోర్టు బెయిల్ ఇస్తూ ఇలా వ్యాఖ్యానించింది.

గర్భిణులు, పాలిచ్చే తల్లులకు కావాల్సింది బెయిల్, జైల్ కాదు.

తల్లి చేసిన నేరం వల్ల పిల్లలను బాధపెట్టకూడదు.

జైలులో పుట్టడం వల్ల
ఆ పిల్లలపై ప్రతికూలం ప్రభావం ఉంటుంది’ అని పేర్కొంది.